# సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల
(రి.నెం.748/టి.డి)
సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)

COMPLAINT NO.16

దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు: మూదుగంటి శ్రీధర్ రెడ్డి , భారతీయ కిషన్ సంగ్

విషయము: విద్యుత్ పంపిణీ సంస్థలు తమరికి ఏ ఆర్ ఆర్ ను తమరికి సమర్పించినారు అట్టి విషయమై నా సలహాలు సూచనలు అభ్యంతరాలను తమరికి విన్నవించుకుంటున్నాను.

సమస్య - సలహా

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| 1 | A) LT కేటగిరిలో 1 ఆఫ్ 2026 యూనిఫామ్ సర్వీస్ లైన్ చార్జెస్ నిర్ణయించి దాని అమలుకు కృషిచేసి రైతులు మరియు ఇతర ఎల్ టి వినియోగదారులు ను ORC లాంటి కష్టాల నుండి తప్పించినందుకు తమరికి వేల వేల దన్యవాదాలు. దానిని అమలును చేయ తలపెట్టినందుకు పంపిణీ సంస్థల యజమాన్యాలకు ప్రభుత్వానికి ప్రత్యేక దన్యవాదాలు. | A) రెగ్యులేషన్ ఆఫ్ 2026 యూనిఫామ్ సర్వీస్ లైన్ ఛార్జీలు జనరల్ బాడీ సమావేశ తీర్మానం యొక్క అనుసారం తగు చర్యలు తీసుకోనబడును. |
| | B) HT వినియోగదారులకు కూడా యూనిఫామ్ సర్వీస్ లైవ్ చార్జెస్ నిర్ణయించి వారిని కూడా ప్రత్యేకంగా నిర్మాణ రంగంలో ఉన్న బిల్లర్స్ కష్టాలను కూడా తొలగించాలని తమరిని ప్రత్యేకంగా ప్రార్థిస్తున్నాను. | B) TGERC అనుమతి తర్వాత తగు చర్య తీసుకోనబడును. |
| | C) వ్యవసాయ రంగం తర్వాత నిర్మాణ రంగంలో అత్యధిక ఉపాధి దొరుకుతున్న కారణంగా అందరికి అందుబాటు ధరలో ఇల్లు ఇవ్వడానికి ఆ రంగానికి వుతం ఇవ్వాల్సింది ఉంది కానీ దురదృష్టవశాత్తు ఆ రంగం వారిని విద్యుత్ కనెక్షన్లు తీసుకుసే సందర్భంలో విపరీతంగా కష్టపడుతున్నారు. వారి కష్టాలను దూరం చేయడానికి నిర్మాణ రంగంలో నుండి ఇద్దరినీ SAC మెంబర్లుగా తీసుకోవాలని తమరికి విన్నవించుకుంటున్నాను. | C) TGERC పరిధిలో కలదు |
| | D) విద్యుత్ పాక వల్ల దుర్మరణం చెందుతున్న రైతులు వినియోగదారులు ప్రైవేటు ఎలెక్ట్రిసియాన్స్ దుర్మరణం చెందినప్పుడు అట్టి సంఘటనలకు బాధ్యులుగా సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారిని సూపరిండెంట్ ఇంజనీర్ గారిని బాధ్యులుగా చేయాలి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఈ దుర్మరణాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా ప్రైవేటు ఎలక్ట్రిషన్ గ్రామాల్లో విద్యుత్తు ఉద్యోగుల క్రింద పనిచేసి దుర్మరణం | D) ప్రమాదం జరిగిన తర్వాత చెల్లించే ఎక్స్ గ్రేషియా TGERC ఆదేశానుసారం చెల్లించడం జరిగింది. ఎక్స్ గ్రేషియా (8) లక్షల పెంపు TGERC పరిధిలోకి వస్తుంది. ప్రమాదం జరిగిన తర్వాత విచారణ జరిపి బాధ్యులైన ఇంజనీర్లపైన తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. |

| | | |
|---|---|---|
| | పాలైనప్పుడు వారిని ఉపయోగించుకున్న పంపిణీ సంస్థల ఉద్యోగులకు ఎటువంటి బాధ్యత వహించడం లేదు. దీనివల్ల గ్రామాల్లోని యువకులు నిరుద్యోగులు కొద్దిపాటి సొమ్ములకు ఆశించి వీరి దగ్గర పనిచేసి అంగ వికలురు అవ్వడమే కాకుండా దుర్మరణం పాలు అవుతున్నారు. వినియోగదారులు ప్రైవేట్ ఎలక్ట్రీషన్స్ దుర్మరణం పాలైనప్పుడు చెల్లించే ఎక్స్రేపియా ను 5 లక్షల నుండి ఎనిమిది లక్షలకు పెంచాలి. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి తగిన చర్యలు తీసుకోవాలని తమరిని ప్రార్థిస్తున్నాను. | |
| | E) టారిఫ్ పెంపు విషయంలో విద్యుత్ పంపిణీ సంస్థలు ఎటువంటి ప్రతిపాదన చేయలేదు. విపరీతమైన నష్టాలలో ఉండి, రావలసిన బాకీలను ప్రభుత్వం మరియు ఇతర వర్గాల నుండి వసూలు చేసుకోలేక నిర్వహణ కొరకు అప్పులు తీసుకొచ్చి తాత్కాలిక ఏర్పాటు చేసుకొని సంస్థను నడుపుతున్నారు. ఏదో ఒక రోజు అప్పుల వలయంలో చిక్కుకున్న ఈ సంస్థలు మూతపడక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. దీనికి మేనేజ్మెంట్ తో పాటు అన్ని స్థాయిల ఉద్యోగులు కూడా బాధ్యులు. ఈ కారణంగా ప్రైవేట్ వ్యాపారస్తులు పంపిణి రంగంలోకి వచ్చి సామాన్య వినియోగదారుల పైన ఎక్కువ భారం మోపి అవకాశం కూడా ఉంది దానికి బాధ్యత మేనేజ్మెంట్ మరియు ఉద్యోగస్తులది. పంపిణీ సంస్థలు తప్పకుండా కాలా అనుగుణంగా పెరిగిన రేట్లు అనుకూలంగా విద్యుత్తు యూనిట్ రేట్లకు కూడా పెంపు ప్రతిపాదించాల్సిన బాధ్యత ఉంది. ఆ బాధ్యతను వారు విస్మరించిన కారణంగా తమరు చొరువు తీసుకొని ధరల పెరుగుదల సహేతుకంగా చేయాలని తమర్ని ప్రార్థిస్తున్నాను. | E) కేటగిరి వారిగా టారిఫ్ రేటు TGERC అనుమతి ప్రకారం మాత్రమే అమలు చేయబడును. |
| | F) దేశంలోని అన్ని ఎయిర్పోర్టుల కన్నా హైదరాబాద్ లో ఉన్న రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో లో యూజర్ చార్జీలు అత్యధికం. కానీ విద్యుత్ చార్జీలు అనుగుణంగా లేవు. ఎయిర్పోర్ట్లో కనీస అవసరాలు అయినా టీ. బిస్కెట్, అల్పాహారం, పార్కింగ్ లాంటి అన్ని రేట్లు అత్యధికం అలాగే విపరీతంగా అడ్వర్టైజ్మెంట్ హోర్డింగులు ద్వారా విద్యుత్ వినియోగం చేస్తున్నారు తధానుగుణంగా విద్యుత్ రేట్లు లేవు కావున తప్పకుండా ఎయిర్పోర్ట్ కు సంబంధించిన రేట్లను సవరించాలి. బస్సు స్టాండ్లతో, రైల్వే స్టేషన్ లతో ఎయిర్పోర్ట్ను పోల్చి ఒకే గాటన కట్ట రాదు. | F) TGERC పరిధిలో కలదు |

| | |
|---|---|
| G) ప్రభుత్వం ఆధ్వర్యంలోని లిఫ్ట్ ఇరిగేషన్ HT 4 గల దాని పాత బకాయిలు రెండు పంపిణీ సంస్థలకు సుమారు 30000 కోట్లు చెల్లించాల్సి ఉన్నది. ఈ రాబోయే సంవత్సరం కు గాను 3470 కోట్లు రూపాయలు ఈ కేటగిరీలో వినియోగం ఉంటుందని చూపించారు. పాత బకాయిలు ప్రభుత్వము వారు ఎప్పుడు చెల్లిస్తారు సరియైన వివరణ ఇవ్వాలి అని తమరికి విన్న వించుకుంటున్నాము. | G) సెస్ పరిధిలో HT కేటగిరి 4 సర్వీసులు లేవు. |
| H) ఎన్పీడీసీఎల్ కు ఆదాయ అంచనా పదివేల కోట్లు ఖర్చు 23 వేల కోట్లు సుమారు ఈ పంపిణీ సంస్థను నడపాల్సిన ఉన్నతాధికారుల పైన ఎంత ఒత్తిడి ఉంటుందో తమరు గమనించాలి దీనికి సరైన పరిష్కార మార్గం కమిషన్ వారు సూచించాలని కమిషన్ వారిని ప్రార్థిస్తున్నాము | H) సెస్ కు సంబంధించినది కాదు. |
| I) ప్రభుత్వం LT క్యాటగిరి డొమెస్టిక్ వారికి 200 యూనిట్లు ఉచితంగా ఇస్తున్నది. ఇతర వర్గాలకు కూడా సబ్సిడీలు నిర్ణయించి ప్రకటించారు. దానికి సంబంధించిన బిల్లులు ఎంత ప్రభుత్వం వారు చెల్లించింది ఎంత. బకాయి ఎంత.ప్రభుత్వం వారి నుండి వచ్చే సబ్సిడీలు ఇతర డబ్బు నెల వారిగా ఎంత వస్తుందో అట్టి క్యాష్ ఫ్లో వివరాలను బహిర్గత పరచాలి. | I)Annexure-I- LT క్యాటగిరి డొమెస్టిక్ కి సంబంధించిన సబ్సిడీ వివరాలు.<br>Annexure-II- వాషర్ మెన్ సబ్సిడీ మరియు నాయి బ్రాహ్మణ సబ్సిడీ వివరాలు.<br>Annexure -III -పవర్లూమ్ సబ్సిడీ వివరాలు ఇందు వెంట జత చేయడం అయినది |
| J) మొత్తం డిస్కమ్ వారీగా ఉన్న అప్పు ఎంత దానిపై వడ్డీ ఎంత. ఆ భారం ఎవరిపైన వేస్తారో కమిషన్ వారు కంపెనీలను అడిగి వివరాలు ప్రకటించేలాగా తగిన చర్యలు తీసుకోవాలని ప్రార్థిస్తున్నాము. | J) REC న్యూ ఢిల్లీ వారి లోను రూ. 19.26 కోట్లు దానిపై వడ్డీ రేటు సంవత్సరానికి 11.61%. |
| K) గతంలో PPA ఒప్పందం కన్నా ఎక్కువ ధర చెల్లించి దానిపైన రికవరీకి కేసులు వేసిన విషయం తెలిసింది. పంపిణీ సంస్థలకు మరియు విద్యుత్ సరఫరా దారులకు మధ్యలో ఉన్న కేసులు వివరాలు వాటిలో ఇన్వాల్వ్ అయిన మొత్తం రూపాయలు అట్టి కేసులకు సంబంధించి వకీళ్లకు ఇచ్చిన ఫీజుల వివరాలను మరియు కేసుల స్థితిగతులను పంపిణీ సంస్థలు తెలియపరిచే విధంగా తమరు సరియైన చర్యలు తీసుకోవాలని ప్రార్థిస్తున్నాము. | K) TGERC ఆమోదించిన టారిఫ్ ఉత్తర్వుల ప్రకారం రూ. 1 ప్రతి ఒక్క యూనిట్ కు రేట్ చొప్పున విద్యుత్ కొనుగోలు చేయుచున్నది. మరియు ఇతర PPA ఒప్పందాలు లేవు. |
| L) సిరిసిల్ల కు సంబంధించిన సెస్ ఆర్థిక వ్యవహారాలు వాళ్ళ నష్టాలు పూడ్చుకోవడానికి తీసుకుంటున్న చర్యలు సవివరంగా తెలియజేయాలి. Cess ఇది సహకార సంస్థనా, విద్యుత్ సంస్థనా సహకార సంస్థ లో పనిచేస్తున్న అందరికీ సహకార సంస్థ వేతనాలు చెల్లించబడతాయి. సహకార రంగంలో పనిచేస్తూ విద్యుత్ రంగా వేతన చట్టాలను | L) మా అభ్యర్థన ప్రకారం వినియోదారులకు CGRF గురించి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించుటకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తాము. |

| | | |
|---|---|---|
| | అమలు చేయడం ఇది సహకారస్ఫూర్తికి విరుద్ధం. నష్టాల్లో ఉన్న ఈ సంవత్సరం వెంటనే దీని లైసెన్సును రద్దుచేసి ఎన్పీడీసీఎల్ లో కలపాలని ప్రార్థిస్తున్నాను.<br><br>కన్జ్యూమర్ ఫోరమ్స్ CGRF గురించి క్షేత్రస్థాయిలో వినియోగదారులకు ఇంకా అవగాహన వచ్చే విధంగా పంపిణీ సంస్థలు ప్రయత్నించడం లేదు. ప్రతి కార్యాలయంలో దీని గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి. అన్ని గ్రామ పంచాయతీలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఫోరం సేవలు అందరికీ అందేటట్లుగా తగు చర్య తీసుకోవాలి. ఫోరం ఛైర్మన్ గారు ఇతర సభ్యులు వినియోగదారులతో ప్రవర్తించేటప్పుడు వినియోగదారులకు సేవకులం వారి కష్టాలను తీర్చే వారిని అనే ధోరణిలో ప్రవర్తించాలి. | |
| | M) ఫోరం నాలుగవ మెంబర్ కు తగిన గౌరవం మరియు కార్యాలయంలో సౌకర్యం ఏర్పాటు చేసి వారి గౌరవ పారితోషకాన్ని కూడా పెంచాలి. వినియోగదారుల పక్షాన వారు వినియోగదారులకు అవగాహన కల్పించడానికి వారికి కొంత ఆర్థిక వెసులుబాటు ఇతర సౌకర్యాలు కల్పించాలి అని తమరిని ప్రార్థిస్తున్నాను. | M) సెస్ పరిధిలో లేదు. |
| | N) క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగుల వేతనాలలో తారతమ్యాలు లేకుండా సరి చేయాలి. ఆర్టిజన్ ఉద్యోగుల వేతనాలు సవరించి వారికి సరియైన రక్షణ గౌరవం ఉద్యోగ రక్షణ గౌరవం కల్పించాలి అని తమరి ద్వారా పంపిణీ సంస్థలను కోరుతున్నాను. | N) సెస్ ఉద్యోగుల సర్వీస్ నియమావళి చాప్టర్-V బైలా నెం.33 ప్రకారం సెస్ లో పనిచేసే అందరి ఉద్యోగులకు TGNPDCL యొక్క జీతభత్యాలు అమలు చేస్తున్నాము. |

24/02/2026.

పరిపాలనా సంచాలకులు

సెస్ లి॥ సిరిసిల్ల

ANNEXURE- I

# GRUHAJYOTHI DOMSTIC SUBSIDY DUES

(Rs. in Crs)

| Financial Year | No. of beneficiaries | Subsidy allowed | Subsidy Received | Balance receivable |
|---|---|---|---|---|
| 2023-24 | 98773 | 2.91 | 2.91 | -- |
| 2024-25 | 105393 | 43.66 | 43.66 | -- |
| 2025-26 (upto JAN-26) | 105842 | 41.08 | 16.78 | 24.30 |

Sreepathi 24/02/2026

MANAGING DIRECTOR
CESS LIMITED SIRCILLA

ANNEXURE - II

## NAYEEBRAHMINS SALOON SHOPS SUBSIDY DUES

(Rs. in Crs)

| Financial Year | No. of beneficiaries | Subsidy allowed | Subsidy Received | Balance receivable |
|---|---|---|---|---|
| 2021-22 | 422 | 0.27 | 0.30 | |
| 2022-23 | 540 | 0.48 | 1.00 | |
| 2023-24 | 597 | 0.54 | 0.00 | |
| 2024-25 | 596 | 0.53 | 0.00 | |
| 2025-26 (upto JAN-26) | 594 | 0.50 | 0.00 | |
| Total | | 2.32 | 0.80 | 1.52 |

## WASHERMEN LAUNDRY SHOPS SUBSIDY DUES

(Rs. in Crs)

| Financial Year | No. of beneficiaries | Subsidy allowed | Subsidy Received | Balance receivable |
|---|---|---|---|---|
| 2021-22 | 722 | 0.48 | 0.30 | |
| 2022-23 | 1597 | 1.64 | 1.50 | |
| 2023-24 | 2058 | 2.73 | 0.00 | |
| 2024-25 | 2054 | 2.92 | 0.00 | |
| 2025-26 (upto JAN-26) | 2062 | 2.72 | 0.00 | |
| Total | | 10.49 | 1.80 | 8.69 |

[signature] 24/02/26

MANAGING DIRECTOR
CESS LIMITED SIRCILLA

## THE CO-OPERATIVE ELECTRIC SUPPLY SOCIETYLIMITED SIRCILLA. ANNEXURE-III

### STATEMENT SHOWING THE POWER LOOMS SUBSIDY DEMAND , AMOUNT RECEIVED AND RECEIVABLE AMOUNT AS ON 31.03.2025

| Sl. No. | FINANCIAL YEAR | Units sold In lakhs | Subsidy Demand Amount | Particulars | Subsidy Amount received | Surcharge amount in Lakhs | Total Amount Rs. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2001-2002 | 32.51 | 28.28 | Lr.No.Dy.CCA®/AO/JAO-II D.No.09/2002 Dated:5.1.2002 | 39.00 | | 39.00 |
| 2 | 2002-2003 | 146.94 | 131.94 | Rc.No.3220/02-A3 Dated:30.05.2002 | 48.50 | | 48.50 |
| 3 | 2003-2004 | 203.77 | 183.40 | Rc.No.280/2001-p Dated:07.02.2003 | 82.00 | | 82.00 |
| 4 | 2004-2005 | 247.31 | 222.58 | Rc.No.280/2003-p Dated:19.06.2003 | 50.00 | | 50.00 |
| 5 | 2005-2006 | 296.52 | 266.87 | Lr.No.SEOP.KNR.SAO.HT.JAO/D.NO.415/2004 Dated:13.01.2004 | 20.25 | | 20.25 |
| 6 | 2006-2007 | 317.02 | 285.32 | Lr.No.SEOP.KNR.SAO.HT.JAO/D.NO.442/2004 Dated:03.02.2004 | 22.15 | | 22.15 |
| 7 | 2007-2008 | 367.40 | 330.66 | Dir Fin & Rev DY.CCA. (Rev ) D.No.494/04 Dated:02.04.2004 | 73.25 | | 73.25 |
| 8 | 2008-2009 | 401.00 | 360.91 | Rc.No.9298/2004-P Dated:18.08.2004 | 15.42 | | 15.42 |
| 9 | 2009-2010 | 471.77 | 424.60 | Lr.No.Dy.CCA®/SAO/AO-R D.No.846/04 Dated:5.1.2002 | 71.95 | 4.93 | 76.88 |
| 10 | 2010-2011 | 433.59 | 390.23 | Lr.Rc.No.998/2004-p Date:07.4.2005 | 89.64 | | 89.64 |
| 11 | 2011-2012 | 478.04 | 430.24 | Lr.Rc.No.998/2004-p Date:05.7.2005 | 73.65 | 6.16 | 79.81 |
| 12 | 2012-2013 | 446.37 | 595.90 | Lr.No.Dy.CCA -R-APPCC D.No.461/05 Dated:28.12.2005 | 90.19 | | 90.19 |
| 13 | 2013-2014 | 399.27 | 730.79 | Lr.No.Dy.CCA ® PPS D.No.225/04 Dated:24.10.06 | 182.46 | 11.85 | 194.31 |
| 14 | 2014-2015 | 404.39 | 756.36 | Lr.No.Dy.CCA -R-APPCC D.No.149/07 Dated:30.03.2007 | 73.72 | 31.97 | 105.69 |
| 15 | 2015-2016 | 366.24 | 684.68 | Lr.RC.No.8803/2007-P Dated:03.08.2007 | 75.00 | | 75.00 |
| 16 | 2016-2017 | 331.47 | 652.67 | Lr.RC.No.8803/2007-P Dated: 26.10.2007 | 75.00 | | 75.00 |
| 17 | 2017-2018 | 325.66 | 651.33 | Lr.RC.No.8803/2007-P Dated: 29.02.2008 | 84.62 | | 84.62 |
| 18 | 2018-2019 | 316.59 | 633.19 | Lr.RC.No.8803/2007-P Dated: 03.04.2008 | 82.10 | | 82.10 |
| 19 | 2019-2020 | 328.68 | 657.37 | Lr.RC.No.1638/2008-P Dated: 27.08.2008 | 94.80 | | 94.80 |
| 20 | 2020-2021 | 266.62 | 533.23 | Lr.RC.No.1638/2008-P Dated: 30.10.2008 | 94.80 | | 94.80 |
| 21 | 2021-2022 | 290.15 | 580.31 | Lr.RC.No.1638/2008-P Dated: 27.02.2009 | 94.80 | | 94.80 |
| 22 | 2022-2023 | 278.75 | 557.50 | Lr.RC.No.1638/2008-P Dated: 02.04.2009 | 94.80 | | 94.80 |
| 23 | 2023-2024 | 219.37 | 438.74 | Receipt During 2013-14 FY | 1454.59 | | 1454.59 |
| 24 | 2024-2025 | 154.23 | 309.37 | Receipt During 2014-15 FY | 204.75 | | 204.75 |
| 25 | 2025-2026 | 136.89 | 274.99 | Cheque No.077670 Dated:17.11.2015 | 627.37 | | 627.37 |
| | | | | Cheque No.077740 Dated:24.03.2016 | 697.59 | | 697.59 |
| | | | | Cheque No.590841 Dated:18.09.2017 | 63.54 | | 63.54 |
| | | | | Through RTGS Dated:18.10.2017 | 989.82 | | 989.82 |
| | | | | **TOTAL RS.** | **5665.76** | **54.91** | **5720.67** |
| | | | | **Net Adjustment of Powerlooms subsidy Rs.** | | | **5665.76** |
| | **TOTAL RS.** | **7660.55** | **11111.46** | **Balance Receivable Amount Rs.** | | | **5445.70** |
| | | | | **FSA RECEIVABLE Rs.** | | | **299.8** |
| | | | | **Estimated Surcharge** | | | **132.83** |
| | | | | **TOTAL RECEIVABLE AMOUNT AS ON Dec-2025 In Jan-2026** | | | **5878.33** |
| | | | | **TOTAL RECEIVABLE AMOUNT AS ON Dec-2025 In Jan-2026** | | | **101.77** |